# సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెని ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్

## తిరుపతి

**నుండి,**
ది చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.
ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్,
ప్రధాన కార్యాలయము,
డోర్. నెం. 19-13-65/A,
శ్రీనివాసపురం, తిరుపతి.

**కు,**
శ్రీ పి.హరిబాబు
జీలావారి కండ్రిక, కేశవకుప్పం
ఎన్.ఆర్. కండ్రిగ (పోస్టు)
కార్వేటినగరం (మండలం), చిత్తూరు జిల్లా
ఆంధ్రప్రదేశ్ - 517 582
ఫోన్ నెం. 9550304941

<u>లేఖ.నెం.సి.జి.యమ్/ఆర్.ఎ.సి. & ఐ.పి.సి/ ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ /జియం/ఆర్.ఎ.సి / ఎఫ్.నెం. 36 /డి.నెం.62 / 24, తేది.17 -01-2024</u>

ఆర్యా,

**విషయము** : 2024-2025 సంవత్సరమునకు ఎ.పి.యస్.పి.డి.సి.ఎల్ యొక్క ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలు - శ్రీ పి.హరిబాబు, చిత్తూరు జిల్లా వారి సూచనలు మరియు అభ్యంతరముల గురించి.

**సూచిక** : శ్రీ పి.హరిబాబు, చిత్తూరు జిల్లా వారి లేఖ తేది. 04-01-2024

*****

పై సూచికలో, ఆ॥సం॥ 2024-2025 నకు గౌరవ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారి వద్ద ఎపిఎస్‌పిడిసిఎల్ ప్రతిపాదించిన ఎ.ఆర్.ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలపై శ్రీ పి.హరిబాబు, చిత్తూరు జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారికి పంపిన సూచనలు మరియు అభ్యంతరాలను పరిశీలించిన మీదట ఈ క్రింది విధముగా సమాధానములు డిస్కం పరిధిలో పొందుపరచడమైనది.

సర్,

1) విద్యుత్ వినియోగదారులకు మీరు మీటర్ బిగించి వాడుకొని నమోదు చేయుచున్నారు. ప్రస్తుతం మీటర్లను ఇంటి బయట ఆరుబయట బిగించి మీటరు రీడింగ్ తీసుకోవడానికి అందరినీ ఒత్తిడి చేసి బయట పెట్టించుకున్నారు. ఆ మీటర్లు వర్షంలో తడిసిననూ, బయట కొయ్యలు రాళ్లు, తగిలిననూ పాడయినచో వినియోగదారులపైన భారం మోపుతున్నారు.

జ) మీటర్ రీడింగ్ సౌలభ్యము మరియు చౌర్యమును అరికట్టుట కొరకు మీటర్‌లను ఇంటి బయట పెట్టించడం జరుగుచున్నది. అమరికకు రక్షణాత్మక ప్రదేశమును చూపించుట లేదా రాళ్ళు, వర్షం తదితరాలవలన పాడైనపుడు కొత్త మీటర్ ఖర్చు భరించుట వినియోగదారుని భాద్యత.

2) ఇదే క్రమంలో వ్యవసాయ సంబంద బావులు బోర్లకి మీటర్లు బిగించాలని సర్వేలు నిర్వహించి ఎస్క్రో అకౌంట్‌లు తెరిచి వినియోగదారుడి ఖాతా నుండి ఎపిఎస్‌పిడిసిఎల్ వారికి జమ జరుగునట్లు ప్రభుత్వం చెప్పడం జరిగింది. పోల్‌లకు తగిలించిన మీటర్లు, బావుల దగ్గర ఆరుబయట గాలి, ఎండ, వర్షానికి మీటర్లు చాలా తొందరగా పాడయిపోతే ఆభారం వినియోగదారుడిపైన వేసే అవకాశం కలదు.

జ) వ్యవసాయ సర్వీసుల వద్ద అమర్చుచున్న స్మార్ట్ మీటర్‌లు వివిధ వాతావరణ పరిస్థితుల వలన పాడవకుండుటకై ఎస్ఎమ్‌సి బాక్స్‌లను అమర్చడం జరుగుచున్నది. స్మార్ట్ మీటర్ల నిర్వహణా భాధ్యత గుత్తేదారుదే. అందువలన వినియోగదారునిపై ఎలాంటి భారము లేదు.

3) ఇప్పటికే ఇతర రాష్ట్రాలలో 4 వేలు, 5 వేలు ఉన్న మీటరు మన ప్రభుత్వం షుమారు 27,000 నుండి 30,000 వరకు కొనుగోలు చేయుచున్నదని పత్రిగా ముఖంకా డిపార్ట్‌మెంటు వారి ద్వారాను సంస్థద్వారాను తెలియవచ్చినది. విద్యుత్ సంస్థ ఇలాంటి అనాలోచిత చర్యల వలన కోట్లలో నష్టపోతూ వినియోగదార్లను కష్ట నష్టాలను ఇవ్వడం సమంజసం కాదు.

జ) వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు అమర్చుతున్న స్మార్ట్ మీటర్‌లను కొనుగోలు చేయుటకు ఎపి ఇప్రొక్యూర్‌మెంట్ ద్వారా బహిరంగ పోటీ బిడ్డింగ్ నిర్వహించి బిడ్డర్‌ను ఎంపిక చేయడం జరిగినది. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌లకు అమర్చుచున్న స్మార్ట్ మీటర్‌ల ధరలు ఆంధ్రప్రదేశ్‌లో ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువగా ఉండుటకు గల కారణాలు క్రింది పరికరాలను అదనముగా అందించబడుచున్నవి.

- యస్‌యమ్‌సి బాక్స్ వాతావరణ పరిస్థితులైన వర్షము, మంచు, అధిక ఉష్ణోగ్రత తదితరాల నుంచి మీటర్ మరియు అనుబంధ పరికరాల రక్షణ.
- యమ్‌సిసిబి అధిక కరెంటు, ఫాల్ట్ ప్రొటెక్షన్ తదితర లక్షణాలు కలిగి ఉంటుంది.
- ఎల్‌టి షంట్ కెపాసిటర్‌లు: పవర్ ఫ్యాక్టర్ మెరుగుదల, వోల్టేజి రెగ్యులేషన్, ఎనర్జీ ఎఫిషన్సీ తదితరాలను అందిస్తాయి.
- ఎర్తింగ్ : వినియోగదారు మోటార్, స్మార్ట్ మీటర్ తదిదరాలకు రక్షణ కల్పిస్తుంది.
- వాతావరణ రక్షక ట్విన్‌కోర్ వైర్‌లు.

ఈ అనుబంధ పరికరాలు అదనముగా అందించుట వలన ఇతర రాష్ట్రాలలోని ధరలతో ఆంధ్రప్రదేశ్ లోని ధరలతో సరిపోల్చలేము.

వ్యవసాయమునకు స్మార్ట్ మీటర్‌ల అమరిక ధరను ప్రభుత్వమే భరించుచున్నందువలన వినియోగదారునిపై ఎలాంటి భారము లేదు.

4) అసలు రైతులు ఏ ఒక్కరూ తమకు మీటర్లు వద్దు అని, మీరు బలవంతంగా పెడుతున్నారు. నదుల క్రింద, కోస్తా డెల్టాలో ఉచితంగా నీళ్లు ఇచ్చే ప్రభుత్వం రాయలసీమలో పుస్తెలమ్మి లక్షలు ఖర్చు పెట్టి పాతాళగంగను పైకి తీసుకొని వచ్చు అతి కష్టంతో పైరు పండించి పూట గడుపుకొనే రైతు మీద మీరు ఎందుకు ఈ వివక్ష. నదుల క్రింద లేని మీటరు బోర్లు వేసిన రైతులకు విదించడం దారుణం, ఘోరం, ఆసమంజసం, అధర్మం, అన్యాయం. కనుక బోర్లకు, బావులకు మీటర్లు పెట్టవద్దండి. అది కాలితే రైతులను ఇబ్బంది పెట్టపద్దండి.

జ) వ్యవసాయము సర్వీసులకు స్మార్ట్ మీటర్ల అమరిక వినియోగమును ఖచ్చితముగా తెలుసుకొనుటకు మరియు ఖచ్చితమైన సబ్సిడీ ప్రభుత్వము అందించుటకై జరుగుచున్నది. ఈ ఖర్చును ప్రభుత్వము భరించుచున్నందు వలన వినియోదారునిపై ఎలాంటి భారము లేదు.

5) పుత్తూరు డి.ఇ. ఆఫీసులో 29-1-2024న జరుగు వీడియో సమావేశంలో నాకు 5 నిమిషములు కేటాయించగలరు.

జ) ఇది గౌరవ కమీషన్ పరిధిలోని అంశము. గౌరవ కమీషన్ వారు ఆ॥సం॥ 2024-25నకు విద్యుచ్ఛక్తి ధరలపై బహిరంగ విచారణకు ముందుగా మీ అభ్యర్థనను పరిశీలించి మీరు హాజరు కావలసిన తేది మరియు డివిజన్ ఆఫీస్ వివరములను ఎపిఇఆర్‌సి వెబ్‌సైట్ నందు పొందుపరుస్తారు.

**చీఫ్ జనరల్ మేనేజర్ / ఆర్.ఎ.సి. & ఐ.పి.సి.**

**దీని నకలు క్రిందివారికి పంపడమైనది :**

**1. ది సెక్రటరి, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (APERC), 11-4-660, 4 వ అంతస్తు, సింగరేణి భవన్, రెడ్‌హిల్స్, హైదరాబాదు**